ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 4 డిసెంబర్ 2024

## కీ శే!!కాసోజు శ్రీకాంత్ చారి
# 15వ వర్ధంతి వేడుకలు..




ప్రజావినికిడి,(మహేశ్వరం):డిసెంబర్ 3:
మీర్పేట్ కార్పొరేషన్ 27 డివిజన్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు విశ్వకర్మ ముద్దుబిడ్డ అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి కి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ, శ్రీకాంతాచారి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కొరకు ప్రాణ త్యాగాన్ని చేసిన మహనీయుడని తెలంగాణ కోసం విశ్వకర్మీయులు ముందుండి కొట్లాడారని అలాంటి విశ్వకర్మలను ప్రభుత్వాలు మర్చిపోయాయని ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం విశ్వకర్మలకు ఫెడరేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని.బీసీ కులాలకు కొందరికి ఇస్తున్నట్టుగా విశ్వకర్మలకు కూడా50 సంవత్సరాలకు పింఛన్ ఇవ్వాలని, అలాగే శ్రీకాంత్ చారి కుటుంబానికి అమరవీరుల కుటుంబాలు ప్రభుత్వం గుర్తించి నామినేట్ పదవులను ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బడంగ్పేట్ విశ్వబ్రాహ్మణ నాయకులు కలకొండ శ్రీనివాస చారి,మీర్పేట్ విశ్వబ్రాహ్మణ నాయకులు మూరుపొజు శివకుమార్ చారి,సిర్ల హిల్స్ కాలనీ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్,డాక్టర్ వెంకటేష్, మోహన్,తిరుమణి, ఆంజనేయులు గౌడ్, అందే సత్తయ్య, శ్రీనివాస్, సాగర్,అభి,సంపట్ల అనిల్ పాల్గొన్నారు..

## ప్రజా అభివృద్ధి సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

ప్రభుత్వాన్ని బద్నాం చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి..
కాంగ్రెస్ సర్కారు పై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి..
నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది..
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 3:
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలోనే అద్భుతాలేమి చేయలేదంటూ భాజపా,బారాసలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్రంలో పదేళ్లు పాలించి మూడోసారి కుర్చీలో కూర్చున్న మోదీతోపాటు రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ కూడ రైతులకు చేసిందేమీ లేదని, అలాంటి వారిప్పుడు కాంగ్రెస్ సర్కారు పై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాల లో జరగని అభివృద్ధి రేవంత్ రెడ్డి 10 నెలలో చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని 13 సంవత్సరాల లో ఇవ్వలేని ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రం సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడానికి నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.కొంతమంది ప్రతిపక్షాలు నాయకులు చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు.గత పది సంవత్సరాలలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని వారి ఇబ్బందులను పట్టించుకోకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం సంపదనే లక్ష్యంగా పని చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## ఇది ప్రజల పాలన కాదు..
# ప్రజల దోపిడీ పాలన..
### బీజేపీ నేత గౌతమ్ రావు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
రాష్ట్రంలో పరిపాలన తీవ్ర అస్తవ్యస్తంగా ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యకుంటే దానికి ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్ కు అధికారాన్ని అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ మాదిరిగానే ప్రజా వ్యతిరేక పాలనను చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం సంవత్సరమే అయినా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారని గౌతమ్ రావు ఘాటుగా విమర్శించారు.గత సంవత్సర కాలంలో కాంగ్రెస్ ఈ రాష్ట్రం కోసం ఏం చేసిందో చెప్పాలని ఆయన నిలదీశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో ఘోరంగా విఫలమైందని గౌతమ్ రావు ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,కార్పోరేటర్లు అమృత,ఉమా రమేష్ యాదవ్,నేతలు డా.సమత,కృష్ణ గౌడ్, అజయ్,సూర్యప్రకాష్ సింగ్,నంద కుమార్, శ్యామ్ రాజ్,వినోద్ యాదవ్,రమేష్ యాదవ్,యశ్వంత్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితతో, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ..
### ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల్లో ఉంటున్నందుకు నవీన్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత అభినందనలు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ప్రజలతో నిత్యం కలిసి ఉంటూ, ప్రజా సమస్యలను తనదైన శైలిలో తీర్చుకుంటూ ముందుకు వెళుతున్న పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అభినందించారు. పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సోమవారం రోజు హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ మర్యాదపూర్వక భేటీలో పార్టీ విషయాలను, నియోజకవర్గ విషయాలను,ప్రజా సమస్యలను పరస్పరం చర్చించుకున్నారు.



## దివ్యాంగులను సన్మానించిన
# మధుయాష్కీ గౌడ్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు పలువురు దివ్యాంగులతో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గడిపారు.వారితో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వాళ్లందర్నీ సన్మానించి వారికి ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉండి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. దివ్యాంగుల సంఘం ప్రతినిధులు పూల నాగరాజు,వంశరాజ్ రామచంద్ర,రాతి కింది అంజి గౌడ్,గోగుల రమేష్,భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## లక్ష తప్పుడు కేసులు పెట్టించినా.. ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను :హరీష్‌రావు



ప్రజావినికిడి, (హైదరాబాద్): అడుగడుగునా సిఎం చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, ఆయన నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన సిఎం మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక తనపై అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు అన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీష్‌రావుపై నమోదైన కేసుపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. మిస్టర్ రేవంత్ రెడ్డి.. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను అని సిఎంను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. -సిఎంకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవు..ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవు%ౌ%సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో తన మీద సంబంధం లేని కేసు పెట్టించినవు%ౌ%పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవు%ౌ%నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇప్పుడు పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించినవు అని రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను%ౌ%ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను హరీష్‌రావు తేల్చిచెప్పారు.

## ఘనంగా అంతర్జాతీయ
# వికలాంగుల దినోత్సవం..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వాన్ని అంబర్పేట్ డివిజన్ మున్సిపల్ గ్రౌండ్లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దివ్యాంగులకు వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ ఇవ్వడం మంచిదే కానీ వారికి ఎంతో ఉపయోగంగా ఉండే బ్యాటరీ వెహికల్స్ ఇస్తే బాగుంటుందని అన్నారు.కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి మరో విడతలో బ్యాటరీ వీల్ చైర్స్ ఇవ్వాలని కోరారు.కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమ రమేష్ యాదవ్,మహాలక్ష్మి, అధికారులు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దివాకర్,అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రజితతో కలిసి దివ్యాంగులకు 15 వీల్ చైర్స్,30 ట్రై సైకిల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,జిహెచ్ఎంసి,ఎస్ఎఫ్ఐ సిబ్బంది, ఆర్పీలు,బిఆర్ఎస్ పార్టీ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట డివిజన్ లో 50 లక్షల నిధులతో
## వరద కాలువ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్..




ప్రజావినికిడి,(అంబర్ పేట్):మంగళవారం రోజు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ కలిసి సుమారుగా 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నూతన పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అంబర్ పెట్ డివిజన్ పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్ స్విమ్మింగ్ పూల్ దగ్గర నుండి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు వర్షాలు పడ్డ సమయంలో భారీగా నీరు నిలిచిపోతుండడంతో అటువంటి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నూతన పైప్లైన్ వేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జాఫర్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

